—బస్ కదిలింది.

—"జయరామ్, శర్మాజీ!" అంటూ ఆప్యాయముగా వీడ్కోలు చెపుతూ బస్ వెంట నడువసాగాడు పండిట్‌జీ.

—కనుమరుగయ్యే వరకు చెయ్యి ఊపుతూ ఉన్నాను. ఆ విధముగా పండిట్‌జీతో నా అధ్యాయము ముగింపుకి వచ్చింది. వేగము అందుకుంది ఢిల్లీ బస్. నా ఆలోచన్లుమటుకు పండిట్‌జీతోనే ఉండిపోయాయి.



# తిరిగిపోని కథ

ఎస్.ఎల్.ఎస్.శర్మ

—పండిట్‌జీ అన్నది మేమందరము గౌరవముగా పిలిచే పేరు. అసలు పేరు కైలాష్‌జీ. అతను మా ఇన్‌స్టిట్యూట్‌లో పోస్ట్‌మాన్. నాకు జీవితములో తటస్థపడిన వ్యక్తులలో పండిట్‌జీ ఎల్లప్పుడూ ప్రత్యేక స్థానము కలిగే ఉంటాడు. నేను ఎమ్. ఎస్‌సి.లో చేరిన మరునాటి నుంచే 'శర్మాజీ'అంటూ ఆప్యాయముగా పిలిచేవాడు. నాకు పోస్ట్ ఉన్నా లేకపోయినా సరే, ప్రతి రోజు నా రూమ్‌కి రాందే పండిట్‌జీకి తోచేదికాదు నాకు టెస్ట్సు ఉన్నా సరే కనీసము పావుగంటైనా పండిట్జీకి కేటాయించాలి. ప్రతి మంగళవారము నాకు స్వీట్స్‌పట్టుకొస్తూ ఉండేవాడు. ఇన్‌స్టిట్యూట్‌లో అందరూ పండిట్‌జీని గౌరవిస్తారు. అందరిచే గౌరవింపబడే వ్యక్తి నన్ను ప్రత్యేకముగ అభిమానించటము నాకు ఎంతో గర్వకారణముగా ఉండేది. పండిట్‌జీ నాకు స్నేహితుడు, మార్గదర్శి, వేదాంతి. నేను పండిట్‌జీచే అంత ప్రభావితుడ్నవ్వటానికి కారణము అతనిలోని ముఖ్యలక్షణం—అది తనకు లభించిన దానితో తృప్తిపొందే గుణము. నేను అక్కడ ఉన్న రెండు సంవత్సరములలో పండిట్‌జీ మొహము మీద చిరునవ్వు లేకుండా ఎప్పుడూ చూసేవాడిని కాను. అసలు పండిట్‌జీకి జీవితములో చీకటి అనేది తెలియదేమో అన్న భ్రాంతి కలుగుతూ ఉండేది.

—పండిట్‌జీ ప్రతి రోజూ ఉదయమే కనపడ్డప్పుడల్లా విష్ చేసేవాడు. నేను పండిట్‌జీలో హాస్యము, గంభీరత్వము సమపాళ్ళలో చూసేవాడిని. అతని విష్‌నిబట్టి నాకు ఉత్తరాలు ఉండేవి లేనివి తెలిసిపోయేది.

'జయరామ్! శర్మాజీ!' అంటే నాకు ఉత్తరాలు ఉండేట్టు 'రామ్ రామ్ !శర్మాజీ!' అన్నాడంటే నాకు లేనట్టే. అన్నట్టు మాయిద్దరిమధ్య ఇంకో కోడ్‌కూడ ఉండేది. నేను ఎమ్. ఎస్‌సి. చదువు తున్నంత కాలము కథలు తెగ వ్రాసి పంపిస్తూ ఉండేవాడిని. కాని అవి చక్కగా నన్ను వెతుక్కుంటూ తిరిగి వచ్చేవి. పండిట్‌జీకి నా ప్రతాపము తెలుసు. కథ తిరిగి వచ్చినప్పుడల్లా దూరంనుంచే చెయ్యి ఊపి "బేచారే! శర్మాజీ! ఔర్ ఏక్ బార్ ట్రైకరో" అంటూ నాకు తగు

**ఉ చి త ము**

శక్తివంతమైన 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ "పెరి – నేషనల్" ట్రాన్సిస్టర్ నెలకు రు. 5/– వంతున వాయిదాల చెల్లింపుపై



ఇపుడు లభించును. ధర రు. 195/– 2 యేండ్లు గ్యారంటీ. ప్రతి సెట్టుతో ఒక ప్రత్యేక బహుమతి. ఆర్డరు ఇంగ్లీషులో లేక హిందీలో పంపండి.

**LITZ AGENCIES (WAP)**
**Post Box No. 1267,**
**Delhi-6.**

35 సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుట్లు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
రా అండ్ కో ఆసుపత్రి
గౌలిగూడ సిటీ బస్ డిపో ఎదుట, రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర.
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544

డా. పి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్టు



వైద్యవిద్వాన్ – వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్కలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, విదేశ య.ల.ఆ. తో ప్రత్యేక చికిత్స, పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్: 700

SUVARNA

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు—17

# తిరిగిపోని కధ

మాత్రము స్టాంపులు అంటించబడిన స్వంత చిరునామాగల కవరు నాచేతిలో పెట్టేవాడు.

'బేచారే! శర్మాజీ!'' అనేసరికే నాకు తెలిసిపోయేది, నాకథ ఒకటి తిరిగి వచ్చేసిందని. పండిట్‌జీలో ఒక సుగుణము ఉంది. నేను స్నేహితులమధ్య ఉంటేమటుకు నన్నెప్పుడు 'బేచారే! శర్మాజీ' అనేవాడు కాదు. తరువాత చల్లగా రూమ్‌కొచ్చి ఇచ్చేవాడు కవరుని.

—''క్యా పండిట్‌జీ! క్యాహై ఇస్‌మే'' అనేవాడిని. అప్పటికి నేనేదో తిరిగొస్తున్న కథలని హుందాగా స్వీకరిస్తున్నట్టు.

''నీకు తెలియదు శర్మాజీ! వాళ్లందరు నిన్ను ఆటలు పట్టించటము, నీ మీద జోకు లెయ్యటము నాకు యిష్టము లేదు. దానివల్ల నువ్వు నిరుత్సాహపడతావు. చాలమంది ఆ మాత్రము కూడా వ్రాయలేరు కదా! నీ రోజు నీకు వచ్చితీరుతుంది. అంతవరకు నీ ప్రయత్నము ఆపకూడదు'' అనేవాడు.

— పండిట్‌జీకి నామీదకల నమ్మకానికి ఆశ్చర్యపోయే వాడిని. నిజంగా పండిట్‌జీ ప్రోద్బలము లేకపోతే నేను వికమార్కుడిని 'జస్ట్ ఫర్‌గెట్' అనుకునే వాడని.

—కథ తిరిగొచ్చినప్పుడల్లా పోష్టంతా పూర్తిచేసుకుని నా రూముకి వచ్చేవాడు. నా కథనంతా హిందీలో అనువాదము చెప్పించుకునేవాడు. తరువాత పండిట్‌జీ కథ నెలా వ్రాస్తే బావుంటుందో చాల సలహాలిచ్చేవాడు. అప్పుడప్పుడు వాటిని చెరిగేసేవాడు. అప్పుడు మటుకు బోలెడు ఉక్రోషము వచ్చేసేది. సలహాలైతే బావుండేవి కాని, నాలో ఓ దుర్గుణము ఉంది. తిరిగొచ్చిన కథల మొహము చూసేవాడిని కాదు. పండిట్‌జీ కూడ అప్పుడప్పుడు జోకు లేస్తుండే వాడు. ''శర్మాజీ! అమ్మాయి పేరు పెట్టి పంపు'' అనో, ''ఎడిటర్ గారి అమ్మాయితో దోస్తీ చెయ్యి'' అనో అంటూండే వాడు. కాని నాకు తెలుసు; పండిట్‌జీ నన్ను మూడ్‌లోకి రప్పించటానికే అలా అంటాడని.

—ఓ రోజు ఇంకొక కథ తిరిగి వచ్చింది. పండిట్‌జీ నా రూమ్‌కొచ్చి కుర్చీలో కూర్చున్నాడు

''ఔర్ క్యా బాత్ హై! శర్మాజీ''అన్నాడు.

''నా మొహం.'' తిరిగొచ్చిన కథ పేజీల్లోకి చూస్తు కూర్చున్నాను. ఆ కథ మీద చాల ఆశలు పెట్టుకున్నాను. స్నేహితులందరు ఉండగా నిరుద్యోగసమస్యమీద చర్చలేపి, సహజత్వము(?)కోసము చర్చలంతా మార్పుచెయ్యకుండా వాళ్లమాటలే వ్రాశాను మేలు ప్రతి వ్రాసేముందర మళ్లీ కథమీద చర్చను సాగించాను. అన్ని తగుజాగ్రత్తలు తీసుకున్నా పంపిన తొంభై రెండవ రోజున విజయవంతముగా ''హాయ్! శర్మాజీ!''అంటూ తిరిగివచ్చేసింది.

తిక్క రేగింది. ఎప్పుడూ నేనంత నిరుత్సాహపడలేదు. నా మొహములో భావాలు చూసి పండిట్ జీ (విరు) నవ్వుతున్నాడు 'టట్!' పండిట్జీకూడ నవ్వుతున్నాడే. నా తిక్కంతా ఎదురుగా ఉన్న పండిట్‌జీ మీదకు తిరిగింది.

''సరే పండిట్‌జీ! ఈ సారి నీ మీద కథ వ్రాయబోతున్నాను''అన్నాను కాచుకోఅన్నట్టు.

— బెదిరినట్టు మొహము పెట్టాడు పండిట్‌జీ! ''నా దారిని నన్నొదులు శర్మాజీ! అంతగా కావాలనుకుంటే మీ లెక్చరర్స్ మీద వ్రాయి.''

''ఆఁ...పొరపాటున పడిందంటే ఇక్కడ మా లెక్చరర్స్ నా తోక కత్తిరించేస్తారు. డిగ్రీ 'హరియోమ్' అయిపోతుంది. అసలే సెంట్ పెర్‌సెంట్ ఇంటెర్నల్ ఎస్సెస్‌మెంట్. సిగరెట్లు కాలిస్తే ఏడిచేవాడు ఒకడు, మంచి చొక్కాలు వేసుకుని జుట్టు కాస్త ఎక్కువ పెంచుకుంటే బ్యార్‌మనే వాడొకడు, అమ్మాయిలతో నవ్వుతూ మాట్లాడితే ఏడిచే వాడు ఇంకొకడు, మార్కెట్‌లోకాని, సినిమా హాల్లో కాని కనపడితే మనము చదువుకి తిలోదకాలు ఇచ్చేసినట్టు గోలెత్తేవాడు మరొకడు... ఇంక వాళ్లమీద కథవ్రాసినట్లు తెలిస్తే-ఇంక చెప్పక్కర్లేదు.''

కాని నేను పండిట్‌జీని వదలదల్చుకోలేదు. కాగితాలు బాల్‌పెన్ తెచ్చుకుని టేబుల్ ముందరకి లాక్కున్నాను. నా హడావుడి చూసి పండిట్‌జీ నవ్వు ఆపుకోలేకపోయాడు.

''శర్మాజీ'! అపుడే వ్రాయటము మొదలు పెట్టావా''

''అబ్బే! రాత్రికి వ్రాస్తాను. ప్రస్తుతము నేను నిన్ను మినీ ఇంటర్వ్యూ చెయ్యబోతున్నాను. కొన్ని ప్రశ్న లడుగుతాను వాటికి జవాబులు తెలిసీచెప్పక పోయావో...ఛ...ఛ... మా ఫ్రెండ్ విక్రమార్కుడు గారు వచ్చేస్తున్నారు రంగములోనికి. వారినలా ప్రక్కన

[42 వ పేజీ చూడండి]

# వారఫలం

మహేష్

16-8-1974 శుక్రవారం మొదలు
22-8-1974 గురువారం వరకు

**మేషం :—** స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వారం ఆఖరులో అనవసరమైన సందేహాలు కలుగుతాయి. స్త్రీలకు—దైవ కార్యాలు నెరవేరతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**వృషభం :—** వృత్తిలో పోటీవారిపోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభించగలదు. ఆర్థిక వ్యవహారాల్లో మోస మాటలు తగవు. మున్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

**మిథునం :—** మీ ఆలోచనలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగించగలదు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనుకూలమైన వార్తలనువింటారు.

**కర్కాటకం :—** వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభించగలదు. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

**సింహం :—** కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. వృత్తిలో శ్రమ కలుగుతుంది. వారంమధ్యలో అన్ని వ్యవహారాలు బాగుంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులనుకల్సుకుంటారు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధికవ్యయం జరుగుతుంది.

**కన్య :—** వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

**తుల :—** అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. బంధువులకు సహాయం చేస్తారు.

**వృశ్చికం :—** ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

**ధనుస్సు—** శ్రమపడినా, ఫలితం దక్కదు. వ్యాపారంలో చికాకులు ఏర్పడతాయి. వారం మధ్యలో అనుకూల వార్తలను వింటారు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలుబాగుంటాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

**మకరం :—** భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో చికాకులకు గురికాగలరు. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో వృత్తివ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

**కుంభం :—** వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. మీ కార్యక్రమాలకు మార్పులువస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

**మీనం :—** మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. వృత్తిలో సాటివారి పోటీ పెరుగుతుంది. ఇతరులతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతిలభిస్తుంది.

---

ఉందా మందాము కాని ఇంక మొదలు పెడుతున్నాను పండిట్‌జీ!''

— అంతవరకు వేళాకోళ మాడుతున్న పండిట్‌జీ నాకు ఎటన్షన్ ఇచ్చాడు.

—''శర్మాజీ! నువ్వు నామీద కథ వ్రాసిన నాకు సంతోషమే. అందులో నేను నీకథకు వస్తువుగా ఉండటము నాకభ్యంతరము లేని విషయము ఈ దెబ్బతోనైనా నీకథ పడితే అదే చాలు''

—పండిట్‌జీ గంభీరత్వము చూసి మూడ్‌లోకి వచ్చాను. సిగరెట్ వెలిగించి మొదలు పెట్టాను ఇంటర్వ్యూ.

''నీ కెంతమంది పిల్లలు''

''ముగ్గురు. ఇద్దరు అబ్బాయిలు. ఒక అమ్మాయి.''

''నువ్వెంత వరకు చదువుకున్నావు''

''స్కూలుఫైనల్ దాకా''

— అబ్బే లాభంలేదు. నా ఇంటర్వ్యూ నాకే నచ్చలేదు. మొదలు పెట్టిన విధానము మరీ

## తిరిగిపోని కథ

(32వ పేజీ తరువాయి)

పాతచింతకాయ పచ్చడిలా ఉంది. అసలు మా స్నేహిత బృందము అంటూనే ఉంటారు. నా కథలకి ప్రారంభము, ముగింపు బావుండవని. (అలా అని మధ్య భాగము బావుంటుందని వాళ్ళ ఉద్దేశ్యము కాదుట) అయినా నా కథలికి నేనేంటే వల్లమాలిన అభిమానము. నన్ను విడిచి ఉండలేక బెంగతో పరిగెత్తుకుని వచ్చేస్తాయి. పాపము ప్రారంభము. ముగింపుల్ని ఎందుకుఅనటం. సరే ఇంటర్వ్యూ ఫక్కీ మారుద్దాము.

''సరే పండిట్‌జీ! నువ్వు పోస్ట్‌మాన్‌గా ఎందుకు చేరాలనుకున్నావు. మా కొచ్చే ప్రొఫెసర్ నీకు హైస్కూలులో క్లాస్‌మేట్‌నని చెప్పేవాడు, ఏమైన ఆర్థిక పరిస్థితుల వల్ల పోస్ట్‌మాన్‌గా చేరావా ?''

—''అదేంలేదు శర్మాజీ! మా నాన్నగారికి నన్ను కాలేజీకి పంపే సత్తా కూడ ఉంది. కాని నాకు పోస్ట్ మాన్ ఉద్యోగం అంటే చాల యిష్టము. నేను చిన్నపిల్లవాడిగా ఉండేటప్పుడే నాకీ ఉద్యోగము చెయ్యాలనిపించేది. మాది పల్లెటూరు. రాజస్థాన్ పల్లెల గూర్చి నీకు చెప్పనక్కరలేదు. ఆరోజుల్లో సైకిలు కూడ గొప్ప వాహనమే. మావూరి పోస్ట్‌మాన్ ఒంటెమీద వచ్చేవాడు. అతను ఒంటె దిగగానే మొత్తము ఊరు అతనిని చుట్టేవారు. అతను అందరికీ గొప్పవాడిగా కనపడేవాడు. నాకు అప్పటినుంచి పోస్ట్‌మాన్ అంటే హీరోవర్షిప్ ప్రారంభమయింది. పెద్దవ్వుతే పోస్ట్‌మాన్ ఉద్యోగమే చెయ్యాలనుకునేవాడిని. అందుకనే స్కూలు చదువు పూర్తి అవ్వగానే పోస్ట్‌మాన్‌గా చేరిపోయాను.''

''హేట్సాఫ్ పండిట్‌జీ! నువ్వు చిన్నతనమునుంచి మనస్ఫూర్తిగా కోరుకున్న ఉద్యోగములోనే చేరావు. సరే ...నీ కిప్పుడింత వయస్సుంది. ఇంత సర్వీస్ ఉండి కూడా ఇంకా




వేలాది వేల ప్రజలచే వాడబడి
ప్రోత్సహించబడినది

శుక్లశక్తి అభివృద్ధిపరచి ఎల్లప్పుడు ఆనంద డోలికలలో యూగులాడచేయును — నూత నోత్సాహము, వీర్యశక్తి, బల ము—ఇవన్నియు పెంపొందించి ఎల్లప్పుడు యవ్వనశక్తితో వర్ధిల్లు — నేడే ఉపయోగించండి !!!

శివరాజ్ "రాజ్ మాత్
టానిక్ బిళ్లలు"

25 బిళ్లలు పొందిన జాడి
ధర రూ. 25/- మాత్రమే.

తపాలా ఛార్జీలు అదనం—ఆంగ్లభాషలో నేడే హెడ్ ఆఫీస్‌కు వ్రాసి వి.పి.పి.ద్వారా పొందండి.

హెడ్ ఆఫీస్ :
"శివరాజ్ ఫార్మసి"
శివదాపురము సబ్ ఆఫీస్, సేలము(తమిళనాడు)

విజయవాడలో లభించు స్థలము :
అసోసియేటెడ్ మెడికల్ డిస్ట్రిబ్యూటర్సు
11—31—23, పార్కు వీధి, విజయవాడ—1.

మద్రాసులో లభించు స్థలము :
శ్రీ భువనేశ్వరి లాడ్జి,
హారిస్‌రోడ్డు, (పుదుపేట బజారు ఎదురుగా)
పుదుపేట, మద్రాసు—600002.
(ఫోను నెం. 811969)

JOHN

## తిరిగిపోని కథ

పోస్ట్‌మాన్ గానే ఉండిపోయావే! ప్రమోషన్స్ రాలేదా!' 'చెప్పాను కదా శర్మాజీ! నా కిప్పటికి ఇంకా మోజు వదల్లేదు. ప్రమోషన్స్ వచ్చాయి. కాని నేను తిరస్కరించాను. నాకీ పోస్ట్‌మాన్ ఉద్యోగమే నచ్చింది. చూడు ... మీ ఇన్‌స్టిట్యూట్‌లో పని చేస్తున్నాను కదా. ఇంత స్టూడెంట్ కమ్యూనిటీ ప్రొద్దున్నే నా రాక కోసము ఎదురు చూడటము, అందులోను నీలాంటి కథలు వ్రాసేవాళ్లు తెగ ఎదురు చూస్తారనుకో. ఇవన్నీ నాకు ఒక ఉన్నతస్థానము యిచ్చినట్లు భావిస్తాను. పైగా ఇంకా డొమెస్టిక్‌గా పోవాలంటే నాకు ఇక్కడ సొంత యిల్లు ఉంది. పాడి వుంది. "ఊరు తెలిసిన ఊరు. ఎందుకు శర్మాజీ! నాకు ప్రమోషన్లు. అవి వస్తే యీ ఊరు వదలి పోవాలి. మీతో నాకు ఉన్న అనుబంధము తెంచుకోవటము నాకు యిష్టములేదు".

"రాజకీయాలికి వద్దాము. దేశములోఉన్న రాజకీయపార్టీలపట్ల నీఅభిప్రాయముఏమిటి?"

"శర్మాజీ! నేను గవర్నమెంట్ ఉద్యోగిని. ఈ విషయములో నన్ను ఏమి అడక్కు. నేను కమిట్ అవ్వటము యిష్టములేదు. కాని భారతదేశము కొరకు, భారత ప్రజల సౌఖ్యము కొరకు చిత్తశుద్ధితో పాటుపడే ఏ పార్టీ అయినా నాకు పరవాలేదు. కాని ఇంకొక దేశ సార్వభౌమాధికారానికి, మన దేశాన్ని ఉపగ్రహ రాజ్యముగా తయారుచేసే పార్టీ మటుకు అధికారములోకి రాకూడదు. రానీయ కూడదు."

"సరే పండిట్‌జీ! ఈ విషయములో నిన్ను యిబ్బంది పెట్టను. సరే యిప్పుడు తిరిగొచ్చిన నా కథా వస్తువే తీసుకో. రేపు మా డిగ్రీలు పూర్తిచేసుకొని బయట ప్రపంచముతో తలపడతాము. కాని మాకు ఉద్యోగావకాశాలు లేవు. ఉద్యోగము సంపాదించటానికి 'కత్‌యా పైసా' చూపాలి. ప్రస్తుతము దేశములో విద్యార్థుల అశాంతికి ఇది ముఖ్య కారణము కదా. మాకు భవిష్యత్తు అంధకారముగా ఉంది. ఈ ఉద్యోగ సమస్యను మూడేళ్లు వాయిదా వెయ్యటానికి రిసెర్చికి వెళ్లితే, ఒక వేళ ఆసక్తితో చేరినా అది చికాకుగా తయారవ్వటము. కెమికల్స్ సప్లై సమముగా ఉండదు. సరియైన ఎక్విప్‌మెంట్ ఉండదు. అక్కడ నుంచి గైడ్సు బాసిజము చూపించటము...థ...నరకము పండిట్‌జీ. ఈ లంచ గొండుల్నే తీసుకో, రాజకీయ నాయకుల్నే తీసుకో, స్వలాభ పరులే కాని, ప్రాంతీయ వాదులే కాని, కల్తీదారులే కాని... వీళ్లందరు మాకు సమాధి కట్టడానికి, రాళ్లు మోస్తున్నారు పండిట్‌జీ."

—"ఆ కట్టబడుతున్న సమాధులను పునాదుల దగ్గర్నుంచి ధ్వంసం చేయగల శక్తి మీలోనే ఉంది. ఇందులో నిరుత్సాహపడ చేయగలిగిందేమీలేదు. పిల్లిని గదిలో పెట్టి కొడితే అది తప్పక తిరుగబడుతుంది. మీరు తిరుగబడే రోజు వస్తుంది. ప్రత్యేకించి మీ యువతరము. మీ విద్యార్థులు, మీ కున్న శక్తి ఎవరికి ఉంది. కల్తీ దారుల్నేమిటి, పార్టీలు మార్చి ప్రభుత్వాలు పడగొడుతూ శీలము లేని ఈ రాజకీయ నాయకుల్నేమిటి... కొంత మందిని పట్టుకొని బహిరంగముగా బడితపూజ జరిపితే మిగతా వాళ్ళు వారే దారిలోకి వస్తారు"

"పండిట్‌జీ! నీలోమరి ఇంత తీవ్ర భావాలున్నాయని తెలియదుసుమ్మీ! అంటే నువ్వు సాయుధ విప్లవము రావాలని ఆశిస్తున్నావా?"

"ఇదిగో శర్మాజీ! మళ్ళీ గందర గోళము తీసుకు వస్తున్నావు. నేను వీధి పోరాటాలు వచ్చి రక్తపాతము జరుగాలని భావించటము లేదు. కాని విద్యార్థులు తలచుకున్ననాడు, వారు స్వయముగా కలుగజేసుకుని మరమ్మత్తులు చేసిననాడు పరిస్థితులింత అధ్వాన్నముగా ఉండవు సరే ఇవాళ్టికి చాలిద్దాము" అంటూ లేచాడు పండిట్‌జీ! పండిట్‌జీని సాగనంపేను. కాని ఇంటర్వ్యూలో పండిట్‌జీ అంటే గౌరవము మరికాస్త పెరిగింది. ఈవాళ అతన్ని క్రొత్తకోణములో చూశాను. ఓవిధముగా పండిట్‌జీ సాధు స్వభావము కలవాడు. అలాంటివాడే దగ్గరదగ్గర దండోపాయము ఒక్కటే మార్గమని అభిప్రాయ పడుతున్నాడు.

తరువాత చాలకాలమువరకు ఇంటర్వ్యూని పునరుద్ధరించ లేక పోయాను.

రెండవ ధపాలో పండిట్‌జీని అడిగాను.

"నన్ను ఎక్కువగా ఆశ్చర్యపరిచేది, నీమొహంలో ఎప్పుడూ చెరగని చిరునవ్వు పండిట్‌జీ !"

"శర్మాజీ! మనము జీవితములో సుఖపడటము; కష్టపడట మనేది మన చేతిలోనే ఉంది. మనకి దొరికిన దానితో తృప్తిపడగల శక్తివుంటే అంతకు మించిన వరమ్ము యింకొకటిలేదు. కాని ఉన్నదానితో సంతృప్తి పడక, అందని వాటికి అర్రులు చాచటము

కు తరగని నిరాశను నిస్సంతృప్తిని యిస్తుందే తప్పితే, నీకు లాభించేది ఉండదు.

సరే నిన్నొక ప్రశ్న అడుగుతాను శర్మాజీ! సూటిగా జవాబు చెప్పు. నువ్వు ఎమ్. ఎస్‌సి పూర్తిచేస్తావు. తరువాత వెంటనే ఉద్యోగమే చెయ్యాలని నిర్ణయించుకొన్నావనుకో. నీకు పెద్ద క్వాలిఫికేషన్ ఉండొచ్చు. కాని నీకు చాల చిన్న ఉద్యోగము దొరుకుతుంది. నీకు నెలకు 250 రూపాయలు వచ్చే ఉద్యోగము. కాని నీ క్వాలిఫికేషన్‌కి 800 రూపాయలు ఉద్యోగము కూడ రావొచ్చు. ఆ 'చిన్న ఉద్యోగములో తృప్తి పడగలవా!''

—ఒక నిముషము బిత్తరపోయి ఆలోచనలో పడ్డాను. కాసేపుచూసి మొదలు పెట్టాడు పండిట్‌జీ.

''క్యా శర్మాజీ! చాల పెద్ద ఆలోచనలో పడ్డావు. నువ్వుదానికి అంగీకరించలేవు దానికి నీలో ఉన్న అహం. నువ్వు ఆ ఉద్యోగము అంగీకరించాల్సివస్తే ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్‌తో బాధ పడతావు. కాని నేననేది అది కూడదనే. నీకాత్మ విశ్వాసము. సంతృప్తి ఉన్నప్పుడు నీకా చిన్న ఉద్యోగమే ఏ పెద్ద ఉద్యోగము యివ్వలేని సుఖాన్నిస్తుంది. కాని అవిలేనప్పుడు ఆ పెద్ద ఉద్యోగము నీ కేదో సుఖాన్ని ఒరగ పెడుతుందని నేననుకోను. ఇంకాపై ఉద్యోగము కావాలనుకుంటావు. అప్పుడు నీకున్న పెద్ద ఉద్యోగమే చిన్నదిగా కనపడుతుంది. దాని గురించి బాధనీకు జీవితములో లోటు కన్పింపజేస్తుంది. అలా అని గొర్రెతోకలా ఎదుగు బొదుగు లేకుండా అక్కడేపడిఉండమని నాఅభిప్రాయము కాదు. జీవితములో పైకి రావటానికి ప్రయత్నించు. దానికి ప్రారంభము అతి తక్కువదైనా అసంతృప్తి రానీయకు. ఎంత త్వరితముగా నిచ్చెన ఎక్కగలవో అంత త్వరగా ఎక్కు. కాని ఎక్కడికక్కడ సంతృప్తిపడటము మరిచిపోకు. నేను నీకు ఏదైనా చెప్పదల్చుకుంటే ఇదే శర్మాజీ! ఆ సంతృప్తిని పొందిన నాడు నీ జీవితము ఆనందమయ మవుతుంది. నువ్వు మనస్ఫూర్తిగా నవ్వుతూ ఉండగలవు!''

—పండిట్‌జీ ఎప్పుడు మాట్లాడినా, అతను వెళ్ళిపోయాక కూడ చాల సేపటి వరకు నాలో ఆలోచనల్ని రేకెత్తిస్తూనే ఉంటాయి.

—నా ఎమ్. ఎస్‌సి పూర్తయింది. ఈరోజు వెళ్ళిపోతున్నానని నిన్న సాయంకాలము చెప్పాను పండిట్‌జీతో. బస్ స్టాండుకి వచ్చాడు. పక్కా రాజస్థానీ వేషము పండిట్‌జీని నేనెప్పుడూ యూనీఫారమ్‌లోనే చూసేవాడిని.

''కైసాహు హై...శర్మాజీ'' అంటూ పలకరించాడు.

—''బహుత్ అచ్ఛాహై పండిట్‌జీ'' అన్నాను.

—బస్ కదిలే టైమయింది. పండిట్‌జీ బస్ ఎక్కేముందర అన్నాడు.

''శర్మాజీ! నీ కథలు ఇంక తిరిగి రాకుండా ఉండాలంటే ఓ సొల్యూషన్''

—ఏమిటన్నట్టు పండిట్‌జీ మొహంలోకి చూశాను. అతని చిరునవ్వులో హాస్యధోరణి తొంగి చూస్తోంది.

''నువ్వు సొంత అడ్రస్ కల కవర్లని కథతో పాటు జతపరచటము మానేయి''

నవ్వొచ్చింది నాకు.

''ఏముంది చిత్తుబుట్టలో పడేస్తారు''

''పడేయనీ! నీకా సంగతి తెలియదు కదా'' దానికి ఇంకా ప్రచురింపబడే యోగ్యత ఉందనుకుంటూ ఉంటావు. ఈ లోపల ఇంకా వ్రాస్తూనే వుండు. కథలు నీ దగ్గరకు తిరిగొచ్చి నిన్ను నిరుత్సాహ పరచవు.''

''క్యా పండిట్‌జీ'' అంటూ వీడ్కోలు చెప్పటానికి వచ్చిన మిగతా స్నేహితు లందరి దగ్గర శలవు తీసుకుని బస్ ఎక్కాను.

—బస్ నెమ్మదిగా కదిలింది.

''నీ షాదీకి నాకు కార్డు పంపు శర్మాజీ! అచ్ఛా... జయరామ్ శర్మాజీ!''

పండిట్‌జీ కళ్ళలో నీళ్ళు. నేనెప్పుడూ చూడని కన్నీళ్ళు. కాని వాటిని తుడుపుతూ చిరునవ్వు వెలిసింది పండిట్‌జీ మొహంమీద.

''అవునుజయరామ్ పండిట్‌జీ''నీకు నాకు మధ్యవున్న అనుబంధం ఎప్పుడూ 'రామ్‌రామ్' అవ్వదు.

SISTA'S-INC-458 TEL

